


## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్

కృశ్చేవ్ పబ్లిక్ మీటింగ్ లో మాట్లాడుతూ, రష్యాని పతనావస్థకి తెచ్చిన స్టాలిన్ ని తెగతిడుతున్నాడు. ఆ మీటింగ్ లోంచి ఒకరు అరిచాడు.

“నువ్వు స్టాలిన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశావు కదా! ఆయనకివన్నీ అప్పుడే ఎందుకు చెప్పలేదు?”

అకస్మాత్తుగా అంతా నిశ్శబ్దం.

“చెయ్యెత్తండి.. ఎవరది?” కోపంగా అరిచాడు కృశ్చేవ్.

ఎవరూ చెయ్యెత్తలేదు..

“ఇప్పుడర్థమయిందా?” అడిగాడు కృశ్చేవ్.

★★★★

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

"మనవూరి ధర్మాసుపత్రిలోని పెద్ద డాక్టరు ధర్మారావుగారు లేరూ, ఆయన చాలా నిజాయితీపరుడనుకో" అన్నాడు కొండలరావు.
"నిజాయితీపరుడని మరీ అంత ధీమాగా ఎలా చెప్పగలవు?" అడిగాడు అప్పలరావు.
"మొన్న ఆ ఆస్పత్రిలోనే చనిపోయిన మా బంధువుకు డెత్ సర్టిఫికెట్ ఇస్తూ 'చావుకు కారణం' అన్న కాలానికి ఎదురుగా తన సంతకం చేశాడు అది చాలదూ?" అన్నాడు కొండలరావు మెచ్చుకోలుగా.

ఒకాయన ఎలెక్షన్లో నిలబడ్డాడు. దాన్లో ఆయనకు ఆయనిది, ఆయన భార్యది కలిపి రెండే రెండు ఓట్లు వచ్చి చిత్తుగా ఓడిపోయాడు.
ఆ మరుసటి రోజునుంచే చేతిలో ఒక పెద్ద తుపాకీ పట్టుకుని ఊళ్ళో తిరగసాగాడు.
ప్రజలకాయన తంతేమీ అర్ధంకాక "ఎందుకు మీరు తుపాకీ పట్టుకుని తిరుగుతున్నారు?" అనడిగారు ఓ రోజు.
"ఈ నియోజక వర్గంలో నాకు అందరూ శత్రువులే అని తేలింది కదా. అందుకే ఈ జాగ్రత్త" అన్నాడాయన వాళ్ళనుద్దేశించి.

"నువ్వు పెద్దయ్యాక ఏం అవాలనుకుంటున్నావ్ రా జంబూ?" అనడిగాడు క్లాసు టీచర్.
"మీలాగా 'టీచర్' అవాలనుందండీ" అన్నాడు జంబూ.
"గుడ్! సరేగానీ నీకు టీచర్ ఉద్యోగమంటే ఎందుకంత ఇష్టం?" అన్నాడు టీచర్ కాస్త గర్వంగా.
"ఎంచక్కా మీకుమల్లే ఇష్టంలేనివాళ్ళని చావబాదొచ్చు కదా" అని తన ఉద్దేశం తెలియజేశాడు జంబూ.

ఓసారి కొందరు దేశ భాషాభిమానులు ఒక మంత్రిగారి దగ్గరకు వెళ్లి దేశభాషల పరిస్థితి మరీ దయనీయంగా వుందనీ, ముఖ్యంగా జానపద వాఙ్మయంలో మంచి కృషి జరగాలని విన్న వించుకున్నారు.

అప్పుడు మంత్రిగారు "మన జానపద వాజ్మయం గురించి మీరేమీ బాధపడకండి. ఈ విషయంలో పరిశీలనుకు ఒక కమిటీని వేసి అవసరమైతే విదేశాల్లో పర్యటించి వస్తాం" అని హామీ ఇచ్చారు.

"ఇవాళ మ్యాజిక్ షోకు టిక్కెట్లు తెచ్చాను తొందరగా తయారవు వెళ్దాం" అన్నాడతను భార్యతో.

"అబ్బ ఇన్నాళ్ళకి నా కాలక్షేపం కోసం ఏదో ఒకటి చెయ్యాలన్న ఆలోచన వచ్చింది చాలా సంతోషం" అన్నది భార్య.

"సర్లే నీ కాలక్షేపం కోసమనుకుంటున్నావా? ఆ మ్యాజిక్ చేసే అతను ఒక గుడ్డును అయిదు గుడ్లు చేస్తాడట. నీవు అది చూసి నేర్చుకుంటావేమోనని" అన్నాడా భర్త.

"అయ్యో? ఒకేసారి మూడు పళ్ళెలా ఊడాయండీ?" అనడిగాడు దంత వైద్యుడు.

"ఏం చెప్పమంటారు. నా భార్య మైసూరు పాకు అనే పేరుతో తయారు చేసిన పదార్ధం తిన్నాను" అన్నాడు రోగి.

"భార్య అంటే అంత భయమేమిటండీ. అంత గట్టిగా ఉన్నపుడు తిననని ఆవిడతో గట్టిగా చెప్పొచ్చు కదా"

"మీరు భలేవారే, తింటే మూడు పళ్ళే ఊడాయి. తిననంటే ముప్పయిరెండూ ఊడేవి."

ఓ హాలీవుడ్ తార రెండో పెళ్ళి చర్చిలో జరుగుతోంది. ఆమెకిద్దరు పిల్లలు. వారిద్దరినీ వెంటబెట్టుకుని పెళ్ళి చేసుకోడానికి వచ్చింది. ఆ పిల్లలిద్దరూ కొంచెం గోల చేయడం ప్రారంభించారు. పెళ్ళికూతురు ఎంత చెప్పినా వాళ్ళు అల్లరి మానలేదు. చివరికి విసుగు పుట్టి ఆమె పిల్లల్ని బెదిరించింది.

"మీరిలాగే గోల చేశారంటే ఈ సారి పెళ్ళికి మిమ్మల్ని చచ్చినా తీసుకురాను."

"నా భర్తను ఒక పుస్తకంలా చదివెయ్యగలను" అందొకావిడ గర్వంగా మహిళా మండలి సమావేశంలో.

"అదేమోగానీ, ఆ పుస్తకాన్ని మాత్రం నీ లైబ్రరీలోనే ఉండేట్లు చూసుకో, చాలు" అంది అది విన్న యింకొకావిడ.

ఒక సంఘ సేవకుడు మద్యపాన నిషేదాన్ని గురించి చెప్పుకుపోతున్నాడు. "మద్యం అనేది ఒక స్లోపాయిజన్ వంటిది. అది నిదానంగా మనిషిని చంపి వేస్తుంది.."
"నిజమే కావచ్చునయ్యా, ఇంతకీ ఇక్కడ చావడానికి తొందరపడుతున్న వారెవరున్నారు?" అన్నాడు నిషామీద ఉన్న ఓ ప్రేక్షకుడు.

"డాక్టరుగారూ, మీరు త్వరగా రావాల్సార్. ఇంటి తాళం రావడంలేదు" అని ఫోను చేశాడో వ్యక్తి టెలిఫోను బూతు నుంచి.
"మీ ఇంటి తాళం రాకపోతే నేనెందుకు రావాలయ్యా? మీ తాళానికీ, నాకు ఏమిటి సంబంధం?" కోపంగా అరిచాడు డాక్టరు నిరంజనం.
"లేకేం సార్..! ఆ తాళం చెవి మా అబ్బాయి పొట్టలో ఉంది"

COMMENTS